ఇంటింటా వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర - కాశీబుగ్గ : మండలంలో బొడ్డపాడు, బొడ్డపాడుకాలనీ, మామిడిపల్లి గ్రామాల్లో గురువారం వైసీపీ నాయ కులు ఇంటింటికి ప్రచారం నిర్వ హించారు. రానున్న ఎన్నికల్లో పలాస వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మత్స్య, పశుసంవర్థక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, చిట్టి, సర్పంచ్ తామాడ మదన్, ఎంపిటిసి మద్దిల పాపారావు, సైని దేశయ్య, సార్ర తిరుపతిరావు, గేదెల సూర్యారావు, జెడ్పిటిసి ప్రతినిధి మచ్చ ధనరాజు, ఎంపిటిసి సభ్యులు గొండు మోహనరావులు పాల్గొన్నారు.

ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - సారవకోట/ జలుమూరు /పొలాకి : ప్రచార కార్య కలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, హింసకు తావు లేకుండా, ఎన్నికలు తిరిగి నిర్వ హించే అవసరం రాకుండా (జీరో వయలెన్స్.. నో రీపోల్), పూర్తి స్వేచ్ఛగా, సజావుగా ఈ దఫా సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా ఎన్నికల కమిషన్ పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు. ఇదే లక్ష్యంతో కృషి చేయాలని ఆయన అధికారులను ఆద శించారు. శుక్రవారం ఆయన సారవకోట, జలుమూరు, పొలాకి మండలాలు పర్య టించారు. సారవకోట, జలుమూరు, పొలాకి మండల తహసీల్దార్ కార్యా లయాల్లో ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీశారు, జలుమూరు, పొలాకి మండలాల్లో పోలింగ్ స్టేషన్లు సందర్శించారు, అలాగే జలు మూరులో ఎఫ్ఎస్టి బృందాల పనితీరును పరిశీలించి అనంతరం సంబంధిత అధి కారులకు కీలక సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశాల్లో ఎటువంటి తేడా వచ్చినా అందుకు సం బంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పటిష్టంగా పనిచేసే విధంగా ముందుగానే తగు ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. పర్యటనలో సారవకోట, జలుమూరు, పొలాకి మండలాల తాసిల్దార్లు, సిబ్బంది, పోలీస్ అధికారులు కలెక్టర్ పర్యటనకు హాజరయ్యారు.

విద్యార్థినిలకు వృత్తి విద్యలో శిక్షణ

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కొత్తపాలెం కస్తూర్బాగాంధీ విద్యాలయం (సి.బి.యస్.ఇ) విద్యార్థిని లకు వృత్తి విద్య శిక్షణలో భాగంగా సర్వశిక్ష అభియన్ స్కిల్ ట్రీ కన్సల్టెన్సీ ద్వారా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ ప్రత్యేక్షంగా బోధించిన అనుభవాలతో ఉత్తమ విద్యను అంది పుచ్చుకునే అవకాశం దొరుకుతుందని కస్తూ ర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ పి లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ మేరకు గురు వారం కస్తూర్బాగాంధీ విద్యాలయంకు చెందిన 9వ తరగతి ఐటి - ఐటీఈఎస్ విద్యార్థినిలకు కే కొత్తూరులో గల బిఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ కు ప్రాజెక్టు పని నిమిత్తము వాటి పని తీరు భవిష్యత్‌లో వాటి వినియోగం పై విద్యా ర్థినిలకు వివరించారు.

సత్యదేవునికి విరివిగా విరాళాలు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేటలో కొత్తగా నిర్మితమై ప్రతిష్టింప బడుతున్న శ్రీసత్యన్నా రాయణస్వామి ఆలయానికి భక్తులు విరివిగా విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోంపేట రోటరీక్లబ్ సభ్యులు తనదైన రీతిలో పెద్ద మొత్తాలను విరాళాలుగాఅందించి దాతృ త్వాన్ని చాటుకున్నారు. రోటరీ అధ్య క్షుడు దుద్ది శ్రీనివాసరావు ముఖ మండపం గ్రానైట్ కొరకు లక్ష 40 వేలు రూపాయలు విరాళంగా అందజేశారు. సెక్రటరీ పైడిశెట్టి వెంకటకృష్ణారావు 2లక్షల 25వేలు, టంకాల వెంకటరమణ లక్ష, వడ్డి శివశంకరరావు 45 వేలు, డాక్టర్ పైడిశెట్టి రమేష్ గ్రానైట్ ఏర్పాట్లు కొరకు 5లక్షలు, సానా గణేష్ ధ్వజ స్తంభం ఏర్పాటుకు 9 లక్షలు, భోజనాలు నిమిత్తం కొంచాడ కిరణ్ 5లక్షలు, పైడిశెట్టి ప్రసన్న లక్షా 25వేలు, సిందిరి శ్రీను లక్షా 36 వేలు, మల్లా నాగేంద్ర 55వేలు, కొండ పల్లి దిలీప్ కుమార్ సీసీ కెమెరాల ఏర్పాటుకు 50వేలు, మల్లా తిరుమలరావు లక్షా 50 వేలు, ఈపరి శివాజీ లక్ష, బరాటం సురేష్ లక్షా 29వేలు, కొల్ల తారకేశ్వరరావు పాతిక వేలు, పైడిశెట్టి శ్రీకర్ 2లక్షల 50వేలు, సానా మురళి పాతిక వేలు, కొత్తకోట రవికుమార్ లక్షా 50 వేలు, కొత్తకోట శేఖర్ 50వేలు, పూనా రజనీకాంత్ 50వేలు, కొంచాడ సాయినాథ్ లక్ష, బూరగాన మణి లక్ష, పూనా సూర్యారావు పాతిక వేలు, పూనా తిరుపతిరావు 36వేలు, వైశ్యరాజు మోహనరావు 20వేలు, డాక్టర్ లక్ష్మీనారాయణ 10వేలు డాక్టర్ దుర్గాప్రసాద్ 5వేలు, మద్ది శ్రీనివాసరావు 10వేలు, మల్లా జగన్మోహన్‌రావు 10వేలు, మల్లా కిషోర్ 10వేలు రూపాయలు అందజేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.

ఆర్మీ జవాను అత్యక్రియుల్లో పాల్గొన్న మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర - పలాస : మండలం మోదుగులపుట్టి గ్రామానికి చెందిన మద్దిల జోగారావు(40) ఆర్మీ జవా నుకు మోదుగులపుట్టి గ్రా మంలో గురువారం అధికార లాంఛ నాలతో అంత్య క్రియులు నిర్వ హించారు. ఈ అంత్యక్రియ కార్య క్రమంలో రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొని మృతదేహానికి అంజలి ఘటించారు. జమ్ముకాశ్మీరులోని దంపూర్ యూనిట్లో జెసీవో క్యాదరులో పని చేస్తూ ఆర్మీజవాను మృతి చెందిన సంగతి పాఠకులకు విధితమే. ఆర్మీ జవాను మద్దిల జోగారావుల మృతదేహానికి జాతీయ పతాకం కప్పి జమ్ముకాశ్మీర్ నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ప్రత్యేక విమానంలో తీసుకు రాగా విశాఖపట్నం నుంచి ఆర్మీ వాహనంలో పలాస మండలం మోదుగులపుట్టి గ్రామానికి తీసుకువచ్చారు. మృతదేహం ఇంటికి చేరుకున్న వెంటనే కుటుంబ సభ్యులు తల్లి ఆదిలక్ష్మీ, భార్య హేమకుమారి, కుమారుడు లక్ష్మీవరప్రసాద్, కుమార్తె చాందినీ కన్నీరు మున్నీరుగా విలపించారు. అనంతరం ఆర్మీ జవాన్లు సమక్షంలో ఎచ్చెర్ల రిజర్వుడు, స్థానిక పోలీసులు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. మృతుడు సోదరుడు ఆర్మీ జవాను మోహనరావు మృతదేహానికి తలకొరివి పెట్టారు. కార్యక్రమంలో కాశీబుగ్గ ఎస్.ఐ పారినాయుడు, ఎంపిపి ఉంగ ప్రవీణ, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణలు పాల్గొన్నారు.

వైసీపీ లిక్కర్ మాఫియా ఇసుక దోపిడీతో ఎన్నికల్లోకి వస్తున్నారు

ఎన్నికల ప్రచారంలో బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - పోలాకి : మాయమాటలతో ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసగించిందని నరసన్నపేట నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆరోపించారు. కొత్త రేవు పంచాయతీలలో జోగంపేట సొండిపేట కొత్తరేవు కోవిరిపేట గ్రామాలలో ప్రచారం చేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం విచ్చలవిడిగా ఇసుక మాఫియా చేసిందని ఇంకా కొనసాగుతుందని ఆరోపించారు. అమ్ముతున్న మద్యం వ్యాపారం కూడా ప్రభుత్వం ఆన్లైన్ ఖాతాలైన ఫోన్ పే గూగుల్ పే వంటి లావాదేవీలు లేవని ఆరోపించారు. దీంతో అవినీతి తేటతెల్లమవుతుందని అన్నారు. ఇసుక దోపిడీతో వైసిపి పార్టీ నాయకులు కోట్లు సంపాదించారన్నారు. జోగంపేట కొత్తరేవు అక్కువరం కోవిరిపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేసి రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను వివరించారు.దోపిడీలు దౌర్జన్యాలను దృష్టిలో పెట్టుకొని సైకో పాలనను రాష్ట్రం నుండి తరిమికొట్టి, చీకటి పాలనను అంతం చెయ్యాలని కోరారు. సాయంత్రం సంతలక్ష్మీపురం పంచాయతీ పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా పంచాయతీలలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విష్ణుమూర్తి సురపు నారాయణదాసు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బలగ ప్రకాష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిరియపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు రోణంకి కృష్ణం నాయుడు, పార్టీ మండల యువజన అధ్యక్షులు లుకలాపు రాంబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి దండాసి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశరావు, ఎంపీటీసీ మోహనరావు, బెవర సింహాద్రి, చిట్టి సింహాచలం, నరసన్నపేట జనసేన ప్రతినిధి యబాజీ చంద్రశేఖర రావు, మాజీ సర్పంచులు డోల ప్రసాదరావు, అన్నాజీరావు, వీర మహిళలు వారధి వరలక్ష్మి, జన సైనికులు గోవింద రామారావు, మైలపల్లి లక్ష్మణరావు, కృష్ణారావు, బిడి పోలయ్య పలువురు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల అభ్యర్థి ఎన్ఈఆర్‌కు ఘనస్వాగతం

తరలివచ్చిన నియోజకవర్గ నాయకులు

విశాలాంధ్ర - రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గ ఉమ్మడి పార్టీలు అభ్యర్థి నడుకుదిటి ఈశ్వర రావు (ఎన్ఈఆర్)కు ఎచ్చెర్ల బిజేపీ అభ్యర్థిగా ఎన్ఈ ఆర్‌ను ప్రకటించిన తరు వాత విజయ వాడ నుంచి జిల్లాకు చేరుకున్న ఈశ్వరరావుకుకు గురువారం జిల్లా ముఖ ద్వారం పైడి బీమవరం, రణస్థలం మండల కేంద్రం రామతీర్థాలు జంక్షన్ వద్ద టీడీపీ, జనసేన, బిజేపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. రణస్థలంలో అంజనేయ స్వామి వద్ద ప్రత్యే పూజలు నిర్వహించిన నాయకులు పూలమాలలతో అపూర్వ స్వాగతం పలు కుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిపార్టీ నాయకులు, కార్యకరక్తలు, అభిమాను, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ర్యాలీలకు, ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, రామ్మోహన్‌రావు

విశాలాంధ్ర - నరసన్నపేట : శాశనసభ ఎన్నికల్లో భాగంగా రాజకీయ పార్టీలు నియోజకవర్గంలో నిర్వహించే ర్యాలీలకు, ప్రచారాలకు తప్పనిసరిగా ఆర్.ఓ అనుమతి తీసుకోవాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జె.వి.ఎస్.ఎస్. రామ్మోహన్‌రావు అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్.వో, రామ్మోహన్‌రావు మాట్లాడుతూ శాంతి, భద్రతలకు భంగం కలగకుండా ప్రచారాలు నిర్వహించాలని, కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు వున్నందున రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు భాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, చింతు రామారావు, రాజాపు అప్పన్న, సతివాడ రామినాయుడు, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, సదాశివుని రాంబాబు, రొణంకి కృష్ణంనాయుడు, పాగోటి అప్పలనాయుడు, జనసేన నాయకులు బలగ ప్రవీణ్‌కుమార్, సిపిఐ నియోజకవర్గ నాయకులు, కొన్న శ్రీనివాసరావు, నెయ్యిల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం కోసం మళ్ళి వస్తా

ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాజకీయం కోసం మరోసారి వస్తానని ప్రస్తుతం దైవ దర్శనం కోసం వచ్చానని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన గురువారం మండలం యలమంచిలి గ్రామంలో జరుగుతున్న శ్రీ దుర్గాదేవి 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రామ్మోహన్‌నాయుడు తమ గ్రామానికి వచ్చారని తెలుసుకున్న గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆలయం వద్దకు చేరుకోని జై తెలుగుదేశం, జై అచ్చెన్నాయుడు, జైజై రామ్మోహన్‌నాయుడు అని జేజేలు పలకడంతో ఆయన అనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజకీయాలు చేయటానికి రాలేదని అమ్మవారిని దర్శించుకోవటానికి వచ్చానని మరో సారి వచ్చి మీ గ్రామంలో ఇంటింటికి వచ్చి మాట్లాడుతానని ఎంపీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, టెక్కలి నియోజక వర్గ తెలుగుమహిళ అధ్యక్షరాలు పూజారి శైలజ, కర్రి అప్పారావు, సాసుమంతు ఆనందరావు, సంబాళ శ్రీనివాస్, రోణంకి లీలామోహన్, తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో చోరీ

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం బ్రాహ్మణతర్ల లక్ష్మీపురం బంటు కొత్తూరు గ్రామాల్లో శివాలయం, కాటమ్మ తల్లి, మంకినమ్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయాల తాళాలు పగలు కొట్టి గర్భ గుడిలో చొరబడి వెండి, ఇత్తడి ఇతర వస్తువులను దొచుకు పోయారు. అయితే గురువారం ఉదయం ఆయా గుడుల పూజారులు ఆలయాలు తెరిచేందుకు వచ్చే సరికి ఆలయాలు తలుపులు తెరిచి ఉండడం చూసి గ్రామ స్తులకు సమాచారం చేరవేశారు. ఆలయ గర్భగుడి లోపలికి వెళ్ళి చూడాగా లక్ష్మి పురం శివాలయంలో సిసి కెమెరా విద్యుత్ తీగలు కత్తిరించి శివ లింగం పై ఉన్న వెండి నామాలు దొంగిలించారు. అలాగే బ్రాహ్మణతర్ల కాటమ్మ తల్లి ఆలయంలో హుండి కొట్టి అందులో ఉన్న సొమ్మును దోచుకున్నారు. హుండీని సమీపంలో పారేశారు. ఈ సంఘటన పై కాశీబుగ్గ పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పారినాయుడు తెలిపారు.

సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టండి

మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి... సంక్షేమ పాలన ద్వారా సుపరిపాలన అందించిన సమర్థవంతమైన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని అందరూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం జలుమూరు మండలం లింగాలపాడు సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో 40 రోజుల్లో జరగనున్న ఎన్నికలు మంచికి, చెడుకి, పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న ఎన్నికలని, మీరంతా పేదలకు మేలు చేసే జగనన్నకు తోడుగా నిలచి ఓటు తో మద్దతు తెలపాలని ఆయన కోరారు. అలాగే ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ పేదలకు సేవ చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే కూటమి గా వస్తున్న తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే జన్మభూమి కమిటీలకు ఓటు వేసిన ట్లేనని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రచారం చేపట్టినప్పుడు దాసన్నకు బ్రహ్మరథం పట్టారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఎంపీపీ వాన గోపి, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, పిఎ సిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, మొజ్జాడ శ్యామలరావు, మాజీ అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, జేసి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల ప్రజలు హాజరయ్యారు.

రైతు సేవలో ఎఫ్ఎస్‌సిఎస్ : అధ్యక్షులు రమణ

విశాలాంధ్ర - రణస్థలం : గ్రామీణ రైతులు సేవలో రణస్థలం రైతు సేవా సహకార సంఘం సేవలు అందిస్తుందని ఎఫ్ఎస్‌సిఎస్ (సొసైటి సంఘం) అధ్యక్షులు కిల్లారి రమణ, మేనేజింగ్ డైరెక్టర్ చప్ప మార్కండేయ స్వామి తెలిపారు. గురువారం మండల కేంద్రం ఎఫ్ఎస్‌సిఎస్ ఆవరణలో సొసైటి సంఘం 65వ మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రునాలు సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించిన రాయితీలను పొందాలన్నారు. సొసైటి రణస్థలం, లావేరు మండ లాలు 15 రెవెన్యూ గ్రామాలకు చెందిన 5988 వివిధ రకాల రైతులు సేవలు అంది స్తున్నామని తెలిపారు. విరేకాక వివిధ రూపంలో డిపోజిట్లు ద్వారా 7326 మంది ఖాతాదారులకు సొసైటి సేవలు అందిస్తున్నారు. అలాగే సంఘంలో రూ॥ 14.45 కోట్లు ఋణాలు,రూ॥ 2.59 కోట్లు డిపాజిట్లుతో మొత్తం రూ॥ 17.04 కోట్లు పైగా వ్యాపారం నిర్వహించామన్నారు. ఎఫ్ఎస్‌సిఎస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లుపై ఇతరు బ్యాంకులు కంటే ఎక్కువ వడ్డీ అందిస్తుందని దిన్ని డిపాజిట్లు దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్స్ జి కన్నప్పడు, దన్నాన సూర్యనారాయణ, ఎఫ్ఎస్‌సిఎస్ సిబ్బంది బి శ్రీధర్, పి సూర్యనారాయణ, పి శ్రీనివాసరావు,సంతు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణదాస్ సమక్షంలో వైసీపీలో చేరిన ఈశా కామేశ్వరరావు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో కామేశ్వరిపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు, లుకులాం సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు, ఈశా కామేశ్వరరావు బుధవారం రాత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ సమ క్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంధర్భంగా మాజీ మంత్రి, కృష్ణదాస్, పార్టీ కండువాను కామేశ్వరరావుకు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కామేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై, వైసిపిలోకి చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఈసి సభ్యురాలు, ధర్మాన పద్మప్రియ, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, పంచాయితీ సర్పంచ్, వాకముళ్ళ చక్రధరరావు, వైసిపి నాయకులు, చింతు రామారావు, సురంగి నర్సింగరావు, దుల్ల వెంకటరమణ, బార్ల వేణుగోపాలరావు, సతివాడ రామినాయుడు పాల్గొన్నారు.

అమ్మకు ఓటు వేసి గెలిపించండి : రెడ్డి శాంతి తనయుడు శ్రావణ్

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఓటు వేసి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించిండి అని ఆమె తనయుడు రెడ్డి శాంతి తనయుడు రెడ్డి శ్రావన్ అన్నారు. గురువారం మండలం మెట్టూ రు కూడలిలో శ్రావణ్ అధ్వ ర్యంలో గుడ్ మార్నింగ్ మెట్టూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్ మార్గాన వివిధ పనులు పై వెళ్తున్నవారుని వారిని ఆపి రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయవలసినన అవశ్యకత ను శ్రవణ్, అయన వెంట ఉన్న స్థానిక వైసీపీ నాయుకులు పియే సిఎస్ చైర్మెన్ చింతడా సూర్యనారాయణ, వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లే శ్రీనివాస రావు మెట్టూ రు బిట్ 2 సర్పంచ్ ఏర్లంకి ధర్మారావు, వైసీపీ సచివాలయాల మండల కన్వీనర్ గాండీ వలస ఆనంద్ రావు ,పుంక్ జే దాస్, నీలకంఠాపురం మాజీ సర్పంచ్ కృష్ణా మోహన్ తదితరులు ప్రజలకు వివరించారు కాగా కూడలిలో ఉన్న వివిధ వ్యపరారస్తులు తో శ్రవన్ కుశల ప్రశ్నలు వేస్తూ వైసీపీకి ఓట్లు వేసి తిలక్‌ను ఎంపీగా రెడ్డీ శాంతిని గెలిపించాలని కోరారు గుడ్ మార్నింగ్ కార్యాక్రమం అనంతరం ఓ టిఫిన్ హెూటల్ వైసీపీ నేతలుతో కలసి అల్పా ఆహారం తీసుకున్నారు.

వైసీపీతోనే రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సత్యరాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : విప్లవాత్మక పాలనతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి, ప్రతి పౌరుడికి పరోక్షంగా, ప్రత్యక్షంగా మేలు జరిగింది వైసీపీతోనే అని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమా మల్లేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్య రాజులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలో గల అక్కయ్యవలస పంచాయతీతో సర్పంచ్ సుంకరి జనార్ధనరావు అద్వర్యంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి వెళ్ళి టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటు అభ్యార్ధిగా పేరాడ తిలక్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని వీరికి మీరంతా ఓట్లు వేసి అత్యంధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి, బగాది దివాకర్, బొడ్డు వెంకటరమణ, మెట్ట సింహాచలం, కాళ్ళ సంజీవరావు, బొడ్డు చెంచులు, సింగుపురం వినోద్, సంపతిరావు వెంకటరమణ, గొద్దు చిరంజీవి, కోతి చిన్నారావు, హనుమంతు గోవింద్, హనుమంతు దాలయ్య, బమ్మిడి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : అటవీ ప్రాంతా లను వన్యప్రాణులను సం రక్షిం చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే మానవ హక్కుల వేదిక, బి.సి సంఘ ప్రతి నిధులు అన్నారు. ఇటీవల అనకాపల్లి పంచా యతీలో ఎలుగు దాడిలో మృతి చెందిన కుటుం బాలను పరామర్శించారు. అనంతరం కాశీబుగ్గ అటవీ రేంజ్ కార్యాలయం అధికారులను కలి సారు. ఈ సందర్భంగా ఎలుగు దాడి సంఘటన వివరించారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అటవీ శాఖా ధికారుల దేనని, వాటికి ఆహారం, నీరు దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలుగుదాడిలో మృతుల కుటుంబాలను ప్రభుత్వ ఉద్యోగంతో పాటు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఒక్కొక్క మృతుని కుటుంబానికి 5 లక్షలు అందిస్తామని అటవీశాఖాధికారులు తెలిపారు. కార్యక్రమంలో బీన ఢిల్లీరావు, పోతనపల్లి కామేశ్వరరావు, అమీరుల్లా బేగ్, కోనారి ఈశ్వరమ్మ, ఇరోతు గురుమూర్తి, గండు కృష్ణమూర్తి, నాతి తేజస్‌లు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - సంతబమ్మాలి : చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. గురువారం ఉమిలాడ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టెక్కలి నియోజక వర్గం లో కింజరాపు అచ్చంనాయుడు మంత్రిగా, ఎమ్మెల్యేగా దశదిశల అభివృద్ధి చేశారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కింజరాపు అచ్చెన్నాయుడును, ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ను అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత మన అందరిపై ఉందని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూరాడ ధనరాజు, సూరాడ భీమారావు, వారాధి చంటి, పరపటి రాజశేఖర రెడ్డి, పంగ అశిరినాయుడు, శవాన ప్రసాదరావు, కూచెట్టి భానుప్రకాష్, బెండి అరుణ్ కుమార్, పిట్ట రాజులు, ఉంకిలి అప్పలనాయుడు, గూట్ల మల్లేశ్వరరావు, మెండ రామినాయుడు, తంగి రమణ, చల్ల జగ్గారావు అల్లు రమేష్, కొర్రయ్య అప్పన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కన్వర్జెన్సీ పనులపై దృష్టి సారించాలి : కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కన్వర్జెన్సీ పనులపై పిఓ, ఎపిఓ లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్.ఆర్.ఈ.జి.యస్.పై ఎంపిడిఓలు, పిఓలు, ఎపిఓలతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులపై మరింత దృష్టి సారించాలని ఆదేశించారు. ఒక్కొక్క ఎపిడి పరిధిలో ఏ ఏ పనులు చేస్తున్నది ఆయన అడుగగా ఫాం పాండ్స్, డీసిల్టింగ్, ట్రెంచెస్, తదితర పనులు చేపడుతున్నట్లు ఎపిడిలు కలెక్టర్ కు వివరించారు. మండలాల్లో నిర్ణయించిన లక్ష్యాలు, గ్రామ పంచాయితీల లక్ష్యం తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఓలు హౌసింగ్ ఎఈలతో సమన్వయం చేసుకోవాలని ఆదే శించారు. మండలాల వారీగా ఆయన సమీక్షించారు. కనీస పని దినాలుపై దృష్టి సారించాలని తెలిపారు. పనులు చేస్తున్న సమయంలో కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నారా లేదా, షెడ్స్ ఉన్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. ప్రథమ చికిత్స తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇచ్చేందుకు ఆషా వర్కర్లు వస్తు న్నార లేదా, తాగునీటి సరఫరా పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఎండ తీవ్రతకు సీరియస్ సమ స్యలు ఏమైనా తలెత్తిన వెంటనే పిడికి తెలియజేయాలన్నారు. అన్ని ఫెసిలిటీస్ కల్పిస్తున్నట్లు ఫోటోలు తెప్పించాలని ఎపిడిఓలను ఆదేశించారు. మొక్కలు పంపిణీపై ఆయన మాట్లాడుతూ ఏ ఏ మొక్కలు పంపిణీ చేస్తారని అడుగగా జీడి కొబ్బరి పంపిణీ చేస్తున్నట్లు ఎపిడి కలెక్టర్‌కు వివరించారు. ప్లాంటేషన్ తక్కువగా ఉందని, ప్లాంటేషన్ పెంచాలన్నారు. మొక్కల సంరక్షణ పై దృష్టి సారించాలని చెప్పారు. వేతనాలు ఎంత వరకు ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి ఉన్నందు వలన ఎన్.ఆర్.ఈ.జి.యస్. విధులు జాగ్రత్తగా నిర్వహిం చాలన్నారు. వచ్చే సమావేశం నాటికి ఇప్పటి వరకు ప్రారంభించని పనులు అన్ని పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వేతనాలు అందజేయడంలో శత శాతం సాదించాలన్నారు. ఎక్కువ పని దినాలు కల్పించాలని చెప్పారు. డ్వామా పీడీ చిట్టిరాజు ఎన్.ఆర్.ఈ.జి.యస్. పనులు పై వివరించారు. ఈ సమా వేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డ్వామా పీడీ చిట్టిరాజు, ఆయా మండలాల నుండి ఎంపిడిఓలు, పిఓలు, ఎపిడిలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ధాన్యాదివాసంలో సత్యదేవుడు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో కొలువు కాబోతున్న శ్రీరమా లక్ష్మీ సమేత సత్యన్నారాయణస్వామి గురువారం భక్తులు ధాన్యాధివాసం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో దేవాలయానికి పోటెత్తారు. ప్రతి ఒక్కరు వరి ధాన్యాన్ని తీసుకొచ్చి విగ్రహాలపై అభిషేకించారు. ఉదయం నుంచి ప్రాత:కాల అర్చన, మూలమంత్ర జపం, సూర్యనమస్కారాలు తదితర కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సదుపాయాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమం బ్రహ్మశ్రీ అక్కా జ్యోష్యుల రమేష్ శర్మ ఆధ్వర్యంలో సాగుతుంది. ఆలయ ధర్మకర్త పైడిశెట్టి బైరిస్వామి, గుడ్ల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా జగన్ మార్చేశారు

బిజెపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి గొండు శంకర్



విశాలాంధ్ర - అరసవల్లి : వైసిపి నిరంకుశ పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతోపాటు రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా జగన్ మార్చేశారని బిజెపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. గురువారం నగరంలోని కృష్ణా పార్క్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీరు, సాగునీరు, మురుగునీరు సమస్య తీవ్రంగా వేధిస్తోందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారిందని అండర్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నగరంలో ఇరుకైన రోడ్ల పట్ల రోడ్ల వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని దీనిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. జిల్లాలో ప్రతిష్టాత్మకమైన కోడి రామ్మూర్తి స్టేడియాన్ని పూర్తిగా శిథిలావస్థకు చేర్చిన ఘనత వైసీపీకే దక్కుతుందని చెప్పారు. శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వెళ్లే రోడ్డు పూర్తిగా గోతులమయంగా మారిందని నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్న వైసీపీ నాయకులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. బీసీ డిక్లరేషన్ ద్వారా వృద్ధులకు రూ 4000 పెంచిన పెన్షన్ అందజేయడం జరుగుతుందని వివరించారు. బీసీలకు రక్షణ చట్టాన్ని కూడా తీసుకొస్తామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 300 మంది బీసీలను దారుణంగా హత్యకు గురికాబడ్డారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం ఖాయమని నీలి మీడియా చెప్పే అసత్యాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. మీరంతా ఆదరించి తనని గెలిపిస్తే మీ ఆశలు నెరవేరే దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరాడ హరగోపాల్, పొట్నూరు తులసీరామ్, విస్సు, నాగేంద్ర యాదవ్, అంబటి లక్ష్మీరాజ్యం, పాండురంగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై ఐక్యత చాటిన కూటమి నేతలు ...

అభ్యర్థి ఎంజీఆర్ విజయానికి కలిసి పని చేద్దాం

విశాలాంధ్ర - కొత్తూరు : తామంతా ఐక్యతతో పని చేసి ఎన్.డిఎ కూటమి కి చెందిన టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందారావు విజయానికి గట్టిగా కృషి చేస్తామని కూటమి లోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు అన్నారు గురువారం నియోజక వర్గం కేంద్రం పాతపట్నంలో కూటమి నేతలు, ముఖ్య కార్యాకర్తల ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ముందుగా అభ్యర్థి ఎంజీ ఆర్‌తో ఒకరితో ఒకరు పరిచయాలను చేసుకున్నారు. అభ్యర్థి ఎంజీఆర్, జనసేన నియోజక వర్గ ఇన్చార్జి గేదెల చైతన్య, బీజేపీ ఇన్చార్జి సలాన శరత్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ్ కార్యదర్శి చోడవరపు గోవిందరావు, సామావేసంలో మాట్లాడారు. అనంతరం ఒకరితో ఒకరు చేతులు కలుపుతూ మీదకు యెత్తి ఐక్యత చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి మాజీ ఎంపీపీ సలన మోహన్‌రావు, కొత్తూరు టీడీపీ నాయకులు యెద్దు దశనాయుడు పి.కులశేఖర అల్వార్, జి.కమలాకర్, ఏ.దశరథ రావు తదితరులు పాల్గొన్నారు.

పితాపురం, నంబలపేటలో టీడీపీ సూపర్ సిక్స్ ప్రచారం



విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి మండలం పితాపురం, నంబలపేట గ్రామలలో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం టెక్కలి టీడీపీ మండల నాయకులు నిర్వ హించారు. రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చె న్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండల తెదేపా నేతలు మండలంలో గల పితాపురం, నంబలపేట గ్రామలలో ప్రతీ కుటుంబాన్ని కలిసి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ ఆశీర్వదించాలని మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు,కోళ్ల లవకుమార్, మామిడి రాము, మెండ దమయంతి, బసవల అప్పల స్వామి, కోళ్ల కామేష్, బెహరా కాళీ, దల్లి రాజేంద్ర ప్రసాద్,రెయ్యి ప్రీతీష్ చంద్ర, వట్టికుళ్ళ ఢిల్లేశ్వర రావు, వట్టికుళ్ళ తిరుమల రావు, వట్టికుళ్ళ రామకృష్ణ, సనపల మురళి, వట్టికుళ్ళ రుక్మగాంధరావు, పోలాకి ధర్మ రావు, బొంగు రామకృష్ణ,తమిరె తిరుపతి రావు,పోలాకి ఆనంద్ రావు,పేర మురళి, జీరు వెంకట రెడ్డి, గురుబెల్లి బాలకృష్ణ, బొడ్డేపల్లి షణ్ముఖ్ రావు, సలన వినోద్ కుమార్, తోట రాజశేఖర్, ప్రఫుల్ల పరిడ, సాధు జోగారావు, బోరిగి వెంకటరమణ, సునీల్, మహేష్, మనోజ్ కుమార్, వాకాడ రామారావు, బగాది సునీల్, గూన సింహాచలం, గండేటి భీమారావు, సతీష్, తెలగవలస అప్పన్న,గండి చంద్ర రావు, పట్నాయక్, కొండయ్య, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఉదారత



విశాలాంధ్ర - కవిటి : ఏపీజే అబ్దుల్ కలామ్ ఫౌండేషన్ సభ్యులు 10,500 వేల రూపాయలు ప్రమాద బాధితునికి అందజేసి తమ ఉదారత చాటుకున్నారు. ఈ మేరకు గురువారం ఏపీజే అబ్దుల్ కలామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలం లోని జి.కరాపాడు గ్రామంలో నెల రోజుల క్రితం దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై రెండు చేతులు చచ్చుబడి నడవలేని స్థితిలో ఉన్న మన్యాల లక్ష్మణ్ కు వైద్య ఖర్చుల నిమిత్తం 10, 500 వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు నిస్సహాయ స్థితిలో ఉన్న లక్ష్మణ్ కు మనోధైర్యం కల్పించారు. ఇతర సేవాసంస్థల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని సంస్థ సభ్యులు తెలియజేశారు. నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే తమ సంస్థ ఏకైక లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం



విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రజలిచ్చిన అధికారాన్ని అడుగడుగునా దుర్వినియోగం చేయటమే కాకుండా తన అసమర్ధపాలనతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని టిడిపి మండలపార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, టెక్కలి నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు పూజారి శైలజలు అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారంలో భాగంగా గురువారం మండలం చీపుర్లపాడు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతీ ఇక్కరు కృషి చేయాలన్నారు. వైసీపీ అరాచకాలకు ముగింపు పలికే సమయం అసన్నమైందన్నారు. ప్రజలెవ్వరూ అధైర్యపడవద్దని రానున్న 50 రోజుల అనంతరం రాష్ట్రానికి మంది రోజులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొండు లక్ష్మణరావు, చల్ల రాము, పట్ట సింహాచలం, కర్రి అప్పారావు, శిమ్మ సింహాచలం, నంబాళ శ్రీనివాస్, బాడాన రమణమ్మ, సాసుమంతు ఆనందరావు, హనుమంతు అప్పలరాజు, రోణంకి లీలామోహన్, తంగుడు సునీల్, దేవాది సింహాద్రమ్మ, వాన లక్ష్మి, ముత్తురాజు, జి. నర్సింగరావు, మెట్ట మోహనరావు, చల్ల రాము, టెక్కలి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కోట సంతోష్ కుమార్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు పార్టీలు సహకరించాలి



విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని నియో జకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం నవీన్ అన్నా రు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సజావుగా ఎన్నికలు జరిగేందు కు సహకరించాలని ఎటువంటి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించేందుకు పార్టీలు యత్నించరాదని తెలిపారు. ప్రచారాలు ఇతర కార్యక్రమాలకు తప్పనిసరిగా అను మతి పొందాలన్నారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు వంటివి ఎటువంటి వాటినైనా నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వాటిని తొలగించాలని తెలిపారు. అనుమతి లేకుండా ఎటువంటి ప్రచారం నిర్వహించ రాదన్నారు. నిబంధ నలకు విరుద్ధమైన వాటిని తొలగించడమే కాకుండా అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

గ్రంధాలయాలకి పుస్తకాలు వితరణ



విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూరిబా పాఠశాల లకు గ్రంథాలయ పుస్తకాలును లయన్సు క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, రామక్రిష్ణ సేవా ఆర్గనై జేషన్ మెంబర్, సక్షం జిల్లా కన్వీనర్, ఛీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, మానవతా సేవా ఆర్గనైజేషన్ జిల్లా మెంబర్ లయన్.డా.ఎం.కె.మిశ్రో వితరణ చేశారు. ఈ సందర్భంగా డా.మిశ్రో మాట్లాడుతూ విద్యార్థి-విద్యార్థినులు గ్రంథాలయంలో పుస్తకాలు పఠనం మరింత మెరుగుపర్చడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్.ఎం.గుర్నాధం, కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ. అంబికా మరియు ఉపాధ్యాయ-ఉపాధ్యాయునీ లు పాల్గొన్నారు.

ఓటరు చైతన్యంపై కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర - సోంపేట : ఓటర్లను చైతన్యపర్చడమే లక్ష్యంగా సోంపేట తహశీల్దార్ విజయ్‌కుమార్, వెలుగు ఎపిఎం వి.వి.రవణమ్మ, రెవెన్యూ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది సంఘాల మహిళలతో ఓటర్ల చైతన్యం కోసం భారీ ఎత్తున ర్యాలీలు, మాన వహారాలు గురువారం చేపట్టారు. మెయిన్‌రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం మెయిన్‌రోడ్డులో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ విజయ్‌కుమార్ మాట్లా డుతూ రాబోవు ఎన్నికల్లో ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. ఓటుహక్కు సద్వి నియోగం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ ఐ.వి.రమణ, పంచాయతీ ఈఓ వం ప్రసాద్, ఆర్.ఐ రవికుమార్, విఆర్వోలు, వెలుగు సీసీలు, సిఎఫ్‌లు పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం



విశాలాంధ్ర - మందస : మండలం బాలిగాం గ్రామంలో టీడీపీ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా చంద్ర బాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీకి సంబ ంధించిన పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ పలాస అభ్యర్థి శిరీషా, ఎం.పి అభ్యర్థి కింజరాపు రామ్మోహనాయుడులను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో బావన దుర్యో ధన, భావన డిల్లీశ్వరరావు, తమిరి భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్ కుమార్, గున్న విక్రమ్, తలగాన పాపారావు, ఇ.జోగారావు, సింహాద్రి, హరిక్రిష్ణలు పాల్గొన్నారు.

సైకిల్‌తో ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల ప్రచారం

విశాలాంధ్ర - కవిటి : ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల వినూత్నంగా సైకిల్ తో గ్రామాలలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ శంఖా రావం కార్యక్రమంలో భాగంగా ఇచ్చాపురం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ సతీమణి బెందాళం నీలోత్పల రాజపురం గ్రామం పరిధిలోని మెట్టవీధి, యర్రవీధి, గునియా వీధి, పోడియావీధి, గోద్దయివీధి, జన్నీవీధి,ఆర్ తొత్తిడిపుట్టుగ, సూరి వీధి, బొర్రపుట్టుగ, తోటూరు, బల్లెపుట్టుగ గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు కు స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్,శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఓటు వేసి ఆదరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జెస్, కేఎస్ఎస్ సభ్యులు, వివిధ అనుబంధ సంస్థలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి : ఏపీఎం గోవింద్



విశాలాంధ్ర - కవిటి : తప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియో గించు కోవాలని ఏపీఎం గోవింద్ అన్నారు.ఈ మేరకు గురువారం కపాసుకుద్ది గ్రామాల్లో మహిళలకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఓటు వజ్రా యుధం వంటిదని దానిని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ ఖాన్, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, విఓఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సి విజిల్‌కు ఫిర్యాదుతో ఆరుగురు వాలంటీర్లు తొలిగింపు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండల కేంద్రం సంతబొమ్మాళి, బోరుభద్ర పంచాయితీ లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆరుగురు వాలంటీర్ లను గురువారం విధులు నుంచి తొలగించి నట్లు ఎంపీడీఓ ఉమ సుందరి తెలిపారు. సంతబొమ్మాళిలో అధికార వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీని వాస్ బుధవారం చేపట్టిన ఎన్నికల ప్రచారం లో వాలంటీర్‌లు కల్లూరి పాపారావు, వాదాల దుర్గారావు, అట్టాడ కామేశ్వరరావు, బొమ్మాలి ఉమాశంకర్‌లు పాల్గొన్నారని, బోరుభద్ర పంచాయతీ లో మల్ల అశ్విని, బొడ్డ శ్రీలత లు ఉపాధి కూలీల కు ఎన్నికల ప్రచారం చేసారని, టిడిపి అభ్యర్థి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం సి విజిలి కు ఆధారాలు తో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆధారాలను పరిశీలించిన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి టెక్కలి సబ్ కలెక్టర్ సూరజ్ కమర్ వలంటీర్లు వెంటనే విధుల నుండి తొలిగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడివో ఉమాసుందరి తెలిపారు. ఆయన ఆదేశాలుతో రెండు పంచాయతీ లలో ఆరుగురు వలంటీర్లను పంచాయితీ లాగిన్ నుండి తొలిగించాలని పంచాయితీ కార్యదర్శి లకు ఆదేశాలు జారీ చేశామని ఎంపిడివో ఉమాసుందరి తెలిపారు.

గార మండల క్యాడరంతా లక్ష్మీదేవి వెంటనే..!

- లక్ష్మీదేవికి టిక్కెట్ కేటాయించాలి
- గొండు శంకర్‌కు టిక్కెట్ ఇవ్వడం సరికాదు
- గార మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



విశాలాంధ్ర - గార : మండలంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి వెంటే ఉన్నారని గార మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లోపింటి రాధాకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని వమరవిల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల ముఖ్య నేతలంతా గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపీ, తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవికి టిక్కెట్ కేటాయించాలని ముక్తకంఠంతో కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధిష్టానం ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించామని చెప్పారు. చంద్రబాబునాయుడును అన్యాయంగా 53 రోజులు జైలులో పెట్టిన సమయంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిద్రహారాలు మాని నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టామని వివరించారు. మా కార్యకర్తల మనో భావాలను దృష్టిలో ఉంచుకొని మరలా చంద్రబాబునాయుడు పునరాలోచించి గుండ లక్ష్మీదేవికి కూటమి అభ్యర్థిగా టిక్కెట్ కేటాయించినట్లైతే అత్యధిక మెజార్టీలో గెలిపించుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఆనాడు చంద్రబాబునాయుడు శాసనసభలో ఇది గౌరవ సభ కాదు కౌరవ సభ చెప్పి తాను మరలా గెలిచి ముఖ్యమంత్రి అయిన తరువాతే సభలో అడుగు పెడతానని శపథం చేశారని గుర్తు చేశారు. మరలా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నా శాసనసభలోకి వెళ్లా మరలా లక్ష్మీదేవికి టిక్కెట్ కేటాయించాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలిచిన ప్రతిసారి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ఈ సంస్కృతిని మరలా పునరావతం కావాలంటే లక్ష్మీదేవితోనే సాధ్యమని వారు కోరారు. జోనల్ అబ్జర్వర్ శ్రీనివాసులురెడ్డి గుండ దంపతులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గుండ దంపతులను మాట్లాడేందుకు రావాలని కబురు పంపించారని చెప్పడం శుభపరిణామంగా భావిస్తున్నామని చెప్పారు. చంద్రబాబునాయుడుతో మాట్లాడిన తరువా టిక్కెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుండ లక్ష్మీదేవిని బరిలో నిలిపి ఆమెకు గార మండలంలో అఖండ మెజార్టీ అందిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్ మాట్లాడుతూ ఆ రోజు ఎంపీ ఇంటి వద్దకు వెళ్లింది అమ్మకు టిక్కెట్ ఇవ్వాలని, లేకుంటే ఎంపీ స్థానంలో కూడా మెజార్టీ తగ్గుతుందని వివరించడానికే వెళ్లామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ గార మండల అధ్యక్షులు లోపింటి రాధాకృష్ణరెడ్డి వమరవిల్లి పంచాయతీలో ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్, తెలుగు యువత నాయకులు కైబాడి రాజు, వాణిజ్య విభాగం కార్యదర్శి జల్లు అబ్బాయినాయుడు, ఎర్రారావు, 24 పంచాయతీలకు చెందిన టీడీపి క్యాడర్ పాల్గొన్నారు.

స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా "శ్రావణ్"...!

విశాలాంధ్ర - ఆమదాలవలస : రానున్న ఎన్నికల్లో స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా ఆమదాల వలస మండలం చీమల వలస గ్రామానికి చెందిన అమ్మ దేవస్థానం ఆలయ నిర్మాణ కర్త సనపల శ్రావణ్ కుమార్ నామి నేషన్ వేయనున్నట్లు విశ్వసనీయంగా తెలి సింది. స్వతహాగా శ్రావణ్ కుమార్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తండ్రి కృష్ణారావు మాస్టర్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్ర మాలతో పాటు ఫ్రీ మెడికల్ క్యాంపులు, అవేర్నెస్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అదే బాటలో అమ్మ దేవస్థానం నిర్మాణం చేపట్టి దేశంలోనే ఎందరో ప్రముఖుల మన్ననలు పొందారు. అమ్మకు ఆలయం నిర్మిం చడం తో ప్రచారమాధ్యమాల్లో ఆయన ఒక స్థానాన్ని సంపాదించారు. స్వతహాగా విద్యావేత్త, హైద రాబాదులో వ్యాపారాలు చేసుకుంటూ స్వగ్రా మంలోని అమ్మకు ఆలయం నిర్మిస్తున్న వ్యక్తిగా ప్రాచుర్యం పొందారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో విశ్రాంత కుర్చీలు, యువతకు క్రీడా కిట్లు, నిరుద్యోగ యువతకు పలు కంపెనీల తో సంప్రదించి ఉపాధిని కల్పించేందుకు అవకాశాలు జాబ్ మేళా ద్వారా కల్పిం చారు. ఇప్పటికే ఉమ్మడి అభ్యర్థిగా టిడిపికి చెందిన కింజరాపు రామ్మోహన్ నాయుడు, వైసిపి అభ్యర్థిగా పేరాడ తిలక్, అభ్యర్థుత్వాలు ఖరారు అయ్యాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. ఈ క్రమంలోనే స్వతంత్ర అభ్యర్థిగా చీమల వల సకు చెందిన శ్రావణ్ కుమార్ నామినేషన్ వేసేందుకు సిద్ధప డుతున్నారు. జిల్లాలోని కాళింగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఇప్పటికే సుపరిచితుడు. పార్టీలతో సంబం ధం లేకుండా అన్ని గ్రామాల్లోనూ సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహించారు. ఆముదా లవలస నుండి కొత్తవలస వరకు ఉండే రోడ్డు కు ఇరువైపులా ఉన్న చెట్లకు కంచికట్టి వాటి ని పెంచేందుకు నిర్వహణ చేపట్టారు. పలు ప్రాంతాల యువత కోరిక మేరకు వారి కను వైన క్రీడా కిట్లను అందించిన వ్యక్తిగా పేరొం దారు. యువత మద్దతుతో స్వతంత్ర అభ్య ర్థిగా పోటీ చేస్తానని ఒక ప్రశ్నకు సమాధా నంగా శ్రావణ్ కుమార్ తన మనసులోని మాటను వెల్లడించారు. నామినేషన్లకు నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత బరిలో ఎంతమంది స్వతంత్రులు ఉంటారో వేచి చూడాల్సి ఉంది.

ఊడికలపాడులో ఘనంగా అమ్మవారి తీరువీధి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో సర్పంచ్ నేతింటి అప్పలస్వామి చిన్నమ్మడులచే నూతనంగా నిర్మించిన శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురు వారం వేలాధి మంది భక్తులు గ్రామ స్థలచే వేదపురోహింతులు సుసరాపు చంద్రశేఖరశర్మ ఆద్వర్యంలో మేళతాళాలలో, కోయి డాన్సులతో అమ్మవారిని ఊరేగింపుగా తీరువీధి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ భక్తులు ప్రతి ఇంటినుంచి ముర్రాటలు తీసుకువచ్చి అమ్మవారికి నీలాభిషేకం చేశారు. అలాగే కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర - కవిటి : మండలంలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ కోసం రాజపురం నుంచి వేస్తున్న ఆల్టర్నేట్ 33 కెవి లైన్ వైరింగ్ కొరకు లైనుకు దగ్గరలో ఉన్న చెట్లు తొలగించుట కొరకు 11 కె.వి కవిటి టౌన్ క్లియరెన్స్ పనుల నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం 1 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.ప్రసాద్, ఏఈ నేతాజీ ప్రకటనలో తెలిపారు.బొర్రాపుట్టుగ, తొత్తిడిపుట్టుగ, కవిటి టౌన్, కవిటి కొత్తూరు, గొంద్యాలపుట్టుగ, ప్రగడపుట్టుగ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహక రించాలని వారు కోరారు.

కొండ కాలువ కబ్జా...



విశాలాంధ్ర - పలాస : పలాస ఆర్టీసి డిపో ఎదురుగా గల కొండకాలువ స్థలంను వైసీపీ కౌన్సిలర్ ప్రతినిధి కబ్జా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైసీపీ పాలనలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గత 30 ఏళ్లుగా వివాదస్పదంగా ఉన్న భూములు, ప్రైవేటు స్థలాలకు రెక్కలొచ్చాయి. ఈ వ్యవహారాల్లో కోట్లాది రూపాయలు చేతులు మారాయని ప్రచారం జరుగుతోంది. ఇదే కోవలో పలాస ఆర్టీసి డిపో ఎదురుగా 20 ఏళ్లుగా తగాదాలో ఉన్న కోట్లాది రూపాయలు విలువ గల స్థలం వివాదం కొలిక్కి రాగా అతి తక్కువ సమయంలో రెండు పెద్ద భవనాలు నిర్మాణాలు జరిగిపోయాయి. దాని ప్రక్కన గల కొండ కాలువ స్థలంను దుఖాణా దారులు విడిచి పెట్టినప్పటికీ దానిని కబ్జా చేసేందుకు దొంగచాటుగా నిర్మాణ పనులు సాగుతున్నాయి. వాస్తవానికి శివాజీనగర్ వైపు నుంచి ఆర్టీసి కాంప్లెక్సు వరకు ఈ కాలువ 5 అడుగులు కాలువగా ఉండగా అక్కడ దుఖాణా దారులు ఇటీవల సొంత నిధులతో 5 అడుగుల కాలువను నిర్మించుకోగా మిగిలిన స్థలం ఖాళీగా ఉంది. ఇటీవల అక్కడ ఆంజనేయ విగ్రహం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో విగ్రహం వెనుక ఉన్న కాలువ ఎవరికి అంతకగా కనిపించక పోవడంతో దుఖాణాల నుంచి 5 అడుగుల ఉన్న కాలువ వంకరటింకరగా రెండు అడుగుల కాలువగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ వ్యవహారం బయటకు కనిపించకుండా పాత ఫ్లెక్సీలను ఆ ప్రాంతంలో అడ్డుగా ఏర్పాటు చేసి 5 అడుగుల కాలువను 2 అడుగులు కాలువగా నిర్మాణం చేసి గతంలో పెద్ద భవనం నిర్మించు కున్న వ్యాపారి విడిచి పెట్టిన స్థలంతో పాటు కాలువలోని 3 అడుగుల స్థలం కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయంపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి కొంతమంది స్థానికులు తీసుకువెళ్లగా తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తమపై దౌర్జా న్యాలకు దిగుతున్నారని, తాము ఈ వ్యవహారంలో ఏం చేయలేమని మున్సిపల్ అధికారులు చేతు లెత్తేస్తున్నారు. లక్షలాది రూపాయలు విలువ ప్రభుత్వ కొండ కాలువ స్థలంను బహాటంగా అక్రమించు కుంటున్నా అటు మున్సిపల్ అధికారులు గాని, రెవిన్యూ అధికారులు గాని దానిపై దృష్టి సారించక పోవడంతో ప్రజలు విస్తుపోతున్నారు. ఈ విషయంపై కమిషనర్ నాగేంద్రబాబును వివరణ కోరగా పరిశీలన జరుపుతామని తెలిపారు.

ఘనంగా శ్రీ కౌశికి జ్యూయలర్స్ ప్రారంభం



విశాలాంధ్ర - అరసవల్లి : స్వర్ణాభరణ ప్రపంచంలో శతాబ్ద కాలపు అనుభవం.. అనుబంధంతో శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల జంక్షన్ వద్ద పేర్ల సాంబమూర్తి వారి శ్రీ కౌశికి జ్యూయలర్స్ నగల దుకాణాన్ని రెవెన్యూ మంత్రి ధర్మాన సతీమణి ధర్మాన గజలక్ష్మి గురువారం ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎం.వి.పద్మావతి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం బంగారు వర్తక సంఘం అధ్యక్షుడు పేర్ల సాంబమూర్తి మాట్లాడుతూ మా జ్యూయలరీ షాపులో బంగారు ఆభరణాలపై తరుగు 3 శాతం నుంచి ప్రారంభమవుతుందన్నారు. వెండి రెగ్యలర్ ఆభరణాలపై తరుగు, మజూరి జీఎస్టీ ఉండదని తెలిపారు. ప్రతీ కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతి అందించనున్నట్లు స్పష్టం చేశారు. స్వర్ణోత్సవం ఆఫర్ లో భాగంగా గోల్డ్ సేవింగ్స్ పర్చేజ్ ప్లాన్ లో శతశాతం బోనస్, ఒక నెల వాయిదా పూర్తిగా ఉచితమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త మధుసూదనరావు, మాధురి దంపతులు, శ్రీకాకుళం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్, అరసవల్లి పాలక మండలి సభ్యులు మండవిల్లి రవి, ఎన్ కేజీ మేనేజింగ్ పార్టనర్లు పేర్ల కిషన్మోహన్ కుమార్, డాక్టర్ పేర్ల హేమంత్ కుమార్, దానవేంద్ర తదితరులు పాల్గొన్నారు.